# స్ఫూర్తి పత్రిక
Voice of Truth

APTEL/26/A0542



విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు.
కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.



ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :72 | పేజీలు : 04 వెల రూ. 2/- | శనివారం 09-05-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 72 | PAGES : 04 PRICE : 2 | SATURDAY, 09 MAY 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |


# సంపద సృష్టితోనే సంక్షేమం..

## కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- ★ప్రారంభమైన కలెక్టర్ల 7వ కాన్ఫరెన్స్
- ★గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందన్న సీఎం
- ★సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయన్న చంద్రబాబు
- ★ఫిర్యాదులను వంద శాతం పరిష్కరించాలని అధికారులకు కీలక ఆదేశం
- ★రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరాయని వెల్లడి



అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో ప్రారంభమైంది. రాష్ట్ర పాలనలో కీలకమైన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కించుకున్నందుకు మిగతా.. 2లో



## విధులకు గైర్హాజరు.. 51 మంది వైద్యులపై ఏపీ సర్కార్ వేటు

- ●ఏపీలో 51 మంది ప్రభుత్వ వైద్యులను శాశ్వతంగా తొలగించిన ప్రభుత్వం
- ●ఏళ్ల తరబడి విధులకు అనధికారికంగా గైర్హాజరు కావడమే కారణం
- ●తొలగించిన వారిలో 8 మంది అసోసియేట్, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు
- ●మరో 33 మంది వైద్యులకు ఛార్జ్ మెమోలు జారీ చేశామన్న మంత్రి సత్యకుమార్

## కొత్త ప్రభుత్వానికి అడ్డుపడం.. ఆ వదంతులను నమ్మొద్దు: స్టాలిన్



- ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామన్న డీఎంకే అధినేత
- కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి అడ్డుపడబోమని స్పష్టీకరణ
- మరో ఎన్నిక లేదా రాజ్యాంగ సంక్షోభం కోరుకోవడం లేదన్న స్టాలిన్



## నెల్లూరులో మహానాడు పనులకు శ్రీకారం..

- చరిత్రలో నిలిచేలా నిర్వహిస్తామన్న నేతలు
- భూమి పూజలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు
- టీడీపీ చరిత్రలో తొలిసారిగా నెల్లూరులో మహానాడు నిర్వహణ
- మే 27 నుంచి 29 వరకు ఇఫ్కో సెజ్‌లో మూడు రోజుల వేడుక

నెల్లూరు: తెలుగుదేశం పార్టీ ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు సన్నాహాలు నెల్లూరు జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మిగతా.. 2లో

# కేరళలో ప్రధాని మోదీని అమిత్‌షాలను ఓడించాం

## మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపండి

- ★ వాళ్లకు ఒక్క సీటే దక్కింది
- ★ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి
- ★ఎయిర్‌పోర్ట్--ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్--3 కింద చేపట్టండి
- ★ఇప్పటికే డీపీఆర్ సమర్పించామని వెల్లడి
- ★కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి



న్యూఢిల్లీ:తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా కేరళలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చిన ఆయన విమానాశ్రయంలో విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు స్పందించారు. 'కేరళలో కాంగ్రెస్ విజయం సాధించింది. అక్కడ రాహుల్, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు నరేంద్ర మోదీ, మిగతా.. 2లో




## కేటీఆర్ పై క్రిమినల్ కేసు నమోదు

- ●రైతు సంగ్రామ సదస్సు వేదికగా రాహుల్, రేవంత్ లపై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు
- ●కేటీఆర్ వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయంటూ కాంగ్రెస్ నేతల ఫిర్యాదు
- ●బీఎన్ఎస్ సెక్షన్లు 504, 505 కింద కేసు నమోదు చేసిన పోలీసులు



## హైదరాబాద్‌లో 40 కి.మీ పొడవైన కొత్త మెట్రో కారిడార్‌కు ప్రణాళిక

- హైదరాబాద్‌లో మరో మెట్రో అద్భుతం.. భూమి లోపల, పైన, ఆకాశంలో ప్రయాణం!
- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి స్కిల్ యూనివర్సిటీ వరకు నిర్మాణం
- అండర్‌గ్రౌండ్, ఎలివేటెడ్, భూమిపై వెళ్లేలా వినూత్న డిజైన్
- ఈ మార్గాన్ని ఫేజ్-3లో చేపట్టాలని కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి మిగతా.. 2లో

## 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ.. ఆర్థికంగా కుదేలైన పాకిస్థాన్

సైనిక చర్య 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం




- పెట్టుబడులు, పర్యాటకం, ఎగుమతుల రంగాలు కుదేలు
- భారత్, బంగ్లాదేశ్ వైపు మళ్లుతున్న అంతర్జాతీయ ఆర్డర్లు
- భారీగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం.. మందగించిన జీడీపీ వృద్ధి

# తమిళనాట రాజకీయ థ్రిల్లర్..

## విజయ్ ప్రభుత్వ ఏర్పాటుపై గవర్నర్ బ్రేక్!

- ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ ప్రతిపాదనను తిరస్కరించిన గవర్నర్
- తగినంత సంఖ్యాబలం లేదని గవర్నర్ ఆర్వీ అర్లేకర్ అసంతృప్తి
- ఫ్లోర్ టెస్ట్‌కు తాను సిద్ధమని గవర్నర్‌కు స్పష్టం చేసిన విజయ్
- మిత్రపక్షాల మద్దతుపై గవర్నర్‌కు అనుమానాలు, ప్రశ్నలు
- టీవీకే, అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు రిసార్టులకు తరలింపుతో పెరిగిన ఉత్కంఠ



తమిళనాడు : తమిళనాడు రాజకీయాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన నటుడు విజయ్ నేతృత్వంలోని మిగతా.. 2లో

# రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన

## ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం

**ఉపరితల ద్రోణి..**

- కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించిన వాతావరణ శాఖ



హైదరాబాద్/అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనాన్ని కలిగించే వార్త చెప్పింది. మిగతా.. 2లో

## తమిళనాట రాజకీయ ఉత్కంఠ.. ఎమ్మెల్యేలతో విజయ్ కీలక భేటీ

తమిళనాట ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ



- టీవీకే ఎమ్మెల్యేలతో పనైయూర్‌లోని పార్టీ కార్యాలయంలో అధినేత విజయ్ సమావేశం
- మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే పార్టీ

## తిరుమలకు ఆధ్యాత్మిక శోభ.. వీధులు, సర్కిళ్లకు కొత్త పేర్లు

- భక్తుల సౌకర్యార్థం రూ.కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం
- తిరుమల వీధులు, సర్కిళ్లకు ఆధ్యాత్మిక, పౌరాణిక పేర్లు ఖరారు
- నాలుగు మాడ వీధులకు నాలుగు వేదాల పేర్లతో నామకరణం
- ధూపదీప నైవేద్యాల సాయాన్ని రూ.5,000 నుంచి రూ.10,000కు పెంపు

**అలిపిరి వద్ద రూ.4.75 కోట్లతో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం యాగశాల**

తిరుపతి: తిరుమల పురవీధులకు ఆధ్యాత్మిక, పౌరాణిక శోభను తీసుకువచ్చే దిశగా టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. క్షేత్రంలోని మాడ వీధులు, ప్రధాన సర్కిళ్లు, రహదారులకు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉన్న మహనీయుల పేర్లను ఖరారు చేసింది. టీటీడీ నియమించిన కమిటీ సిఫార్సుల మేరకు ఈ కొత్త పేర్లకు పాలకమండలి సమావేశంలో ఆమోదముద్ర మిగతా.. 2లో



# బంగారం పేరుతో బహిరంగ మోసం..!

- డోన్--గుంతకల్ కేంద్రాలుగా నకిలీ బంగారం దందా..?
- గోల్డ్ కోటింగ్ నగలతో లక్షల రుణాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు
- ఆలూరులో వెలుగులోకి వచ్చిన ఘటనతో బ్యాంకింగ్ వర్గాల్లో ఆందోళన
- నకిలీ బంగారం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేయాలంటున్న ప్రజలు



నకిలీ ఆభరణాల తనిఖీ తప్పనిసరి

**ఆలూరు, మే 08 (స్ఫూర్తి పత్రిక):** బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతున్న వేళ అదే పరిస్థితిని అవకాశంగా మలుచుకుని నకిలీ బంగారం ముఠాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నాయన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా కర్నూలు జిల్లా డోన్, అనంతపురం జిల్లా గుంటకల్ పట్టణాలను కేంద్రాలుగా చేసుకుని ఇత్తడి, రాగి, ఇనుము వంటి లోహాలతో తయారు చేసిన నగలపై పలుసార్లు బంగారు పూత వేసి అసలైన బంగారంలా మార్చి మార్కెట్‌లోకి పంపుతున్నారన్న ప్రచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ నకిలీ నగలు ఆలూరు, ఆదోని మాత్రమే కాకుండా పలు పట్టణాలు, ప్రధాన నగరాలకు కూడా సరఫరా అవుతున్నాయన్న సమాచారం వినిపిస్తోంది. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ నగలను తాకట్టు పెట్టి లక్షల్లో రుణాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు బ్యాంకింగ్ వర్గాల్లో ఆందోళనకు దారితీస్తున్నాయి.

### ఆలూరులో వెలుగులోకి వచ్చిన ఘటన

ఇటీవల ఆలూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ బ్యాంకులో జరిగిన ఘటన ఈ వ్యవహారంపై అనుమానాలను మరింత బలపరిచింది. ఓ వ్యక్తి మహిళలు ధరించే బంగారు గాజులను తాకట్టు పెట్టి సుమారు రూ.2 లక్షల వరకు రుణం పొందినట్లు తెలిసింది. అయితే అనంతరం అతను బ్యాంకుకు రాకపోవడం, వడ్డీ చెల్లింపులు నిలిపివేయడంతో సిబ్బందికి అనుమానం వచ్చినట్లు సమాచారం. దీంతో నగలను మరోసారి పరీక్షించగా పైభాగంలో కొద్ది పొరల వరకు మాత్రమే బంగారు పూత ఉండి, లోపల రాగి, ఇత్తడి వంటి లోహాలు ఉన్నట్లు గుర్తించినట్లు బ్యాంకు వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో బ్యాంకు సిబ్బంది అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. సంబంధిత వ్యక్తిని సంప్రదించగా కొంత గడువు ఇవ్వాలని, డబ్బులు తిరిగి చెల్లిస్తానని కోరినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసే అంశాన్ని కూడా బ్యాంకు వర్గాలు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

### రద్దీ సమయాల్లోనే మోసాలా..?

ప్రైవేట్ బ్యాంకుల్లో రద్దీ ఎక్కువగా ఉండే సమయాలను లక్ష్యంగా చేసుకుని ఈ తరహా మోసాలు జరుగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త వ్యక్తులతో పాటు స్థానికంగా పరిచయాలున్న కొందరి ద్వారా కూడా తాకట్టు వ్యవహారాలు నిర్వహిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. దీంతో సిబ్బందికి అనుమానం రాకుండా మోసగాళ్లు వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



### ప్రజలనూ వదలట్లేదా..?

కొన్ని ప్రాంతాల్లో తక్కువ నాణ్యత గల బంగారాన్ని అధిక నాణ్యతగా చూపించి విక్రయిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఈ తరహా విక్రయాలు జరుగుతున్నాయంటూ స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నగలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టేందుకు వెళ్లినప్పుడు “నాణ్యత తక్కువగా ఉంది” అంటూ తిరస్కరిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సమాచారం. దీంతో వినియోగదారులు, బంగారు దుకాణాల యజమానుల మధ్య వాగ్వాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

### అధికార యంత్రాంగం దృష్టి సారించాలన్న డిమాండ్

నకిలీ బంగారం తయారీ, సరఫరా వ్యవహారం వెనుక పెద్ద స్థాయి ముఠాలు పనిచేస్తున్నాయా..? వారికి ఆర్థిక, రాజకీయ అండదండలు ఉన్నాయా..? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ అంశాలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. ప్రజల కష్టార్జిత డబ్బుతో కొనుగోలు చేసే బంగారం విషయంలో ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే విషయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. నకిలీ బంగారం వ్యవహారంపై పోలీసులు, ఆదాయపు పన్ను, వాణిజ్య పన్నులు, వినియోగదారుల సంరక్షణ శాఖలు సమన్వయంతో సమగ్ర విచారణ చేపట్టి అసలు సూత్రధారులను గుర్తించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఈ నెల 10 నుండి కెసిటిఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

**హోళగుంద, మే 08 (స్ఫూర్తి పత్రిక) :** మండల పరిధిలోని ఇంగళదహల్ గ్రామంలో ఈనెల 10వ తేదీ నుండి కేసి తిమ్మారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు రఫీక్, రాజు, మాస చంద్రశేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ కేసి తిమ్మారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను గత 30 సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని ఏడది కూడా క్రికెట్ క్రీడాకారులను ఉత్తేజపరిచే కార్యక్రమంలో భాగంగా ఇంగళదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం నందు ఈనెల 10వ తేదీ నుండి నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పోటీలలో ఫైనల్ మ్యాచ్లో తలపడి మొదటి విజేతగా నిలిచిన జట్టుకు 30 వేల నగదు, రెండవ విజేతగా నిలిచిన జట్టుకు 15 నగదు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు 1500 ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. వివరాలకు 9110391890,7893587255,8185848551 ఈ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# ఢిల్లీ పాలనలో ఆప్ చెరగని ముద్ర!

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు భారతీయ జనతా పార్టీలోకి ఫిరాయించడం మూడు రకాల ప్రతిస్పందనలను పురిగొల్పింది. మొదటిది-- ఫిరాయింపుదారులపై ఏహ్యత. వారు సిగ్గూ శరమూ లేని అవకాశవాదులు అనే ఈసడింపు బాగా వ్యక్తమయింది. రెండోది-- ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను తప్పుపట్టడం. పార్టీలో సర్వాధినేతగా వెలిగిపోయేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే వ్యక్తిపూజను ప్రోత్సహిస్తున్నారని, తత్కారణంగా సమర్థులైన పలువురు నాయకులు ఆప్ నుంచి వెళ్లిపోవలసి వచ్చిందనే విమర్శలు వెల్లువెత్తాయి. మూడోది-- వివేచనాపరులైన హిందూత్వ వ్యతిరేకులు ఎవరూ అసలు ఆప్‌కు ఓటు వేయరనే అనే వాదనను ముందుకు తీసుకువచ్చింది. ఆప్ ఆవిర్భావానికి దారితీసిన అవినీతి నిర్మూలనా ఉద్యమం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతుతోనే జరిగినందున ఆప్‌ను సమర్థించడమేమిటని ఆ వాదన చేస్తున్నవారు ప్రశ్నిస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ పదే పదే తానూ హిందూ మతస్థుడినేనని బహిరంగంగా చాటుకోవడాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. మత వివక్షకు వ్యతిరేకంగా ఢిల్లీలోని షహీన్‌బాగ్‌లో రోజుల తరబడి శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళలకు.. కేజ్రీవాల్ సంఘీభావం తెలుపకపోవడాన్ని కూడా పలువురు ఆక్షేపించారుఈ విమర్శలు అన్నిటిలోనూ సమంజసత్వమున్నది, సందేహం లేదు. నైతిక విశ్వాసాలు, భావజాల నిబద్ధతతో కాకుండా ఆర్థిక ప్రలోభాలు, అవినీతి ఆరోపణలపై సంభావ్య దర్యాప్తులకు భయపడే ఈ ఫిరాయింపులు జరిగాయనేది స్పష్టం. ఆప్ విపత్కర పరిస్థితి ఈ వ్యాస రచయితకు ఒక విధమైన విచారాన్ని కలిగిస్తోంది. ఆలోచనాత్మకమైన విచారమది. ఆప్ తన పదమూడు సంవత్సరాలకు పైగా అస్తిత్వంలో భారత ప్రజాస్వామ్యాన్ని ప్రగాఢం చేసే మేలు పనులు కొన్ని చేసింది. ఇది విస్మరించకూడని వాస్తవం.ఆప్‌ను ప్రశంసించేందుకు మరొక ప్రముఖ కారణం కూడా ఉన్నది. ఢిల్లీలో అధికారంలో ఉండగా పాలనా వ్యవహారాలలో ఆ పార్టీ ప్రభుత్వం అమలుపరచిన సంస్కరణలు. పాఠశాల విద్యలో ఆ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను నేను ప్రత్యేకంగా ప్రస్తావించదలిచాను. 2015లో ఆప్ అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాల విద్యారంగానికి నిధుల కేటాయింపును ఇతోధికంగా పెంచింది. ప్రభుత్వ పాఠశాలలోని సదుపాయాలను మెరుగుపరిచేందుకు పూనుకుంది. కొత్త పాఠశాలల నేర్పాటు చేసింది. ఉన్న పాఠశాలలకు కొత్త భవనాలు నిర్మించింది. తరగతి గదుల్లో బోధనా సదుపాయాలను నవీకరణ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహేతుకంగా మరిన్ని అధికారాలు కల్పించింది. వారు తమ విచక్షణ ప్రకారం వినియోగించేందుకు నిధులు సమకూర్చింది. విద్యాశాఖ అధికారులపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే వెసులుబాటును ప్రధానోపాధ్యాయులకు కల్పించింది.ప్రభుత్వ పాఠశాలలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తిని సమకూర్చడంతో పాటు అభ్యసన ఫలితాలు బాగా మెరుగుపడేలా ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించడమే ఆప్ ప్రభుత్వ విద్యా సంస్కరణల లక్ష్యం. ‘బాల బాలికలందరికీ పఠనం, లేఖనం, అంకగణితంలో గట్టి పునాదులు నిర్మించడమే లక్ష్యంగా బోధనా కార్యక్రమాలను రూపొందించారని’ యామినీ అయ్యర్ తన పరిశోధనా గ్రంథం ‘హవంంశీఅం ఱఅ శ్ఛీవ ఋబఱఋఏఓఎ టతీశీఎ ఐవశ్రీష్ట్రఱ'ం గాఎష్ట్రశీశీశ్రీం’ లో రాశారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు బాలల అభ్యసన స్థాయిని బట్టి తరగతులను మూడు విధాలుగా పునర్వ్యవస్థీకరించారు. కొత్తగా రూపొందించిన బోధనా కార్యక్రమాలను అమలుపరిచేందుకు మెంటార్ టీచర్లు అనే కొత్త ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఎంపిక చేసి నియమించారు. వేసవి సెలవుల్లో బాలలకు పుస్తక పఠన మేళాలు నిర్వహించారు. కొత్త పాఠ్య పుస్తకాలను రూపొందించారు. జీవిత సత్యాలను బోధించే కథల ఆధారిత ‘హ్యాపీనెస్ కరిక్యులమ్’ను రూపొందించి అమలుపరిచారు. ఈ పాఠాలపై విద్యార్థుల సామూహిక చర్చలను ప్రోత్సహించారు.ఆప్ అధికారంలోకి వచ్చిననాటికి ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాల విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోయి ఉందని, అయినా దానిని కొత్త దిశలో మెరుగ్గా ముందుకు నడిపించడంలో ఆప్ సర్కార్ సఫలమైందని యామిని ప్రశంసించారు. ఈ సంస్కరణల సాఫల్యానికి ప్రధాన కారకుడు విద్యామంత్రి మనీష్ సిసోడియా. విద్యారంగంపై సిసోడియా దృక్పథంలో నాలుగు విశిష్ట గుణాలు ఉన్నాయని ఆయనతో కలిసి పనిచేసిన విద్యావేత్త ఒకరు నాకు చెప్పారు. వాటిలో మొదటిది-- ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావం; బోధనా వృత్తి ప్రాముఖ్యత, పవిత్రత పట్ల సంపూర్ణ అవగాహన. రెండోది-- పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య ప్రగాఢ సంబంధాలను పెంపొందించేందుకు సిసోడియా ఇచ్చిన అగ్ర ప్రాధాన్యం. మూడోది-- బాలల అభ్యసనంపై దృష్టిని కేంద్రీకరించాలని పాఠశాలలను ప్రేరేపించడం. చదువులో వెనుకబడినవారికి అవకాశాలు కల్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని ఉపాధ్యాయులకు పదే పదే చెప్పేవారు. నాల్గవది-- పాఠ్య ప్రణాళికలను, సమస్త విద్యా బోధన ప్రక్రియను మానవతా దృక్కోణంలో రూపొందించేందుకు సిసోడియా నిరంతర కృషి. విద్య పట్ల ఆయన దృక్పథం ప్రజా కేంద్రితమైనది. పాఠశాల వ్యవస్థతో ప్రమేయమున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బాలల శ్రేయస్సుకు అగ్ర ప్రాధాన్యమిచ్చేది.సిసోడియాలోని మరొక విలక్షణతను కూడా నేను ప్రస్తావించదలుచుకున్నాను. అది: వినయశీల ఉత్సుకత. విద్వజ్ఞులు, విద్యారంగంలో కృషి చేస్తున్న ఎన్జీఓలు చెప్పే విషయాలను శ్రద్ధగా విని, పరిస్థితులను మెరుగుపరిచేందుకు వారి సలహాలు తీసుకుని పాటించడమనేది మన రాజకీయవేత్తలలో చాలా అరుదు. ఇటువంటి విశిష్ట గుణం సిసోడియాలో ఉన్నది. ఆయన అందరికీ అందుబాటులో ఉంటారు. ఎటువంటి భేషజాలకు పోకుండా ఎదుటివారు చెప్పేది శ్రద్ధగా వింటారు. తగిన రీతిలో నిర్ణయాలు తీసుకుంటారు. సిసోడియా క్రమబద్ధంగా పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించేవారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే విద్యా వ్యాసంగాలపై అభిరుచి ఉండి, విద్యారంగ పరిస్థితులను మెరుగుపరచడంపై నిబద్ధత ఉన్న అధికారుల బృందం నొకదాన్ని ఆయన సమీకరించారు. దురదృష్టవశాత్తు 2020 తరువాత ఈ విద్యా సంస్కరణల పురోగతి కుంటుపడింది. కోవిడ్ ఉపద్రవం ఇందుకొక పాక్షిక కారణం కాగా, ఆ ఏడాది ఆప్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు మళ్లీ అధికారం అప్పగించడంతో ఆ సర్కార్‌పై కేంద్రం వ్యతిరేకత మరింత తీవ్రమయింది. పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో విద్యామంత్రితో కలిసి ప్రశస్త కృషిచేసిన పీడబ్ల్యూడీ మంత్రి సత్యేంద్ర జైన్‌ను 2022లో అరెస్ట్ చేశారు. 2023లో సిసోడియా సైతం జైలుకు వెళ్లారు; 2024లో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌నే అరెస్ట్ చేసి జైలులో నిర్బంధించారు. ఆప్ పట్ల కేంద్ర ప్రభుత్వ రాజకీయ శత్రుత్వం, కక్షసాధింపు వైఖరి కారణంగానే ఈ పరిణామాలు సంభవించాయి. ఫలితంగా, భ్రష్టుపట్టిన ప్రభుత్వ విద్యా వ్యవస్థను మౌలికంగా మెరుగుపరిచేందుకు ఆప్ సర్కార్ చేపట్టిన దార్శనిక విద్యా సంస్కరణలు మందగించాయి.అధికారంలో ఉన్నప్పుడు ప్రజారోగ్య సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచేందుకు ఆప్ ప్రశస్త కృషి చేసింది. 2019లో ఢిల్లీ ఐఐటీ పరిశోధకుల బృందం నివేదిక ఒకటి ఇలా పేర్కొంది: ‘ఆప్ సర్కార్ నెలకొల్పిన మొహల్లా క్లినిక్‌లు మంచి ఫలితాలనిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య భద్రతా సదుపాయాలు అందుబాటులో ఉండడంతో పాటు వ్యయాలు.. కాయకష్టంపై బతికే సామాన్య పౌరులు భరించదగిన స్థాయిలో ఉంటున్నాయి. పట్టణ పౌర సదుపాయాలు అధ్వానంగా ఉన్న ప్రాంతాలలో ఈ క్లినిక్‌లను నెలకొల్పడం వల్ల ఆరోగ్యసేవలను చాలా సమీపంలో సత్వరమే పొందడం పేదలకు సాధ్యమవుతోంది.’కేంద్ర ప్రభుత్వ నిర్విరామ వ్యతిరేకత నడుమ ఆప్ సర్కార్ ఆరోగ్య భద్రత, విద్యా రంగాలలో సంస్కరణలను అమలుపరిచింది. పంజాబ్‌లో ఆప్ అధికారానికి వచ్చిన పిమ్మట ఈ వ్యతిరేకత మరింత తీవ్రమయింది. ఆప్ ఎదుగుదలను అదుపు చేయకపోతే ఉత్తరాది రాష్ట్రాలలో తమ ప్రాబల్యానికి ఆ పార్టీ అవరోధమవుతుందని బీజేపీ భయపడింది. ఆ కారణంగానే ఆప్ అగ్ర నాయకులను అరెస్ట్ చేసి, వారిని అప్రతిష్ఠ పాలు చేసేందుకు పూనుకున్నది.ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఏ రాష్ట్రంలోనూ ఆప్ పోటీదారుగా లేదు. ప్రధాన పోటీదారుల్లో ఒకటైన బీజేపీ హిందూ స్వాభిమానం, అధికారంలోకి వస్తే తాము అమలుపరిచే నగదు సహాయక పథకాల గురించి మాట్లాడింది. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, తమిళనాడులో డీఎంకెలు బెంగాలీల, తమిళుల ఆత్మగౌరవం, నగదు పంపిణీ రూపేణా సమకూర్చే సంక్షేమ పథకాల గురించి మాట్లాడాయి. ఎన్నికల ప్రచారంలో ఈ పార్టీలు ఎక్కడా పాఠశాల విద్యా వసతుల మెరుగుదల, ఆరోగ్య భద్రతా సదుపాయాల గురించి మాట్లాడనే లేదు. ప్రజలకు దీర్ఘకాలిక సుఖసంతోషాలను ఖాయం చేసేవి ఏమిటి? తక్షణ ఖర్చులకు ఒక వేయి రూపాయలు ఉదారంగా అందుబాటులో ఉంచడం లేదా మరొకరి ధార్మిక విశ్వాసాలను తక్కువ చేస్తూ సొంత మతాన్ని కీర్తించుకోవడమా?! వాటి కంటే బాలల భావి జీవితానికి దృఢమైన పునాదులు వేసే ప్రశస్త పాఠశాలలు, ఆరోగ్యానికి భద్రత కల్పించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే చాలా చాలా ముఖ్యం కాదూ?

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం







- ఆలూరులో టీడీపీ ప్రజా వినతి కార్యక్రమానికి విశేష స్పందన
- అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చిన వైకుంఠం జ్యోతి
- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్న టీడీపీ నాయకత్వం



**ఆలూరు, మే 08 (స్ఫూర్తి పత్రిక):** ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన “ప్రజా వినతి” కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వివరించారు.తాగునీటి కొరత, రహదారుల మరమ్మతులు, పెన్షన్ సమస్యలు, రెవెన్యూ సంబంధిత ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. సమస్యలను స్వయంగా పరిశీలించిన వైకుంఠం జ్యోతి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ప్రతి సమస్యను ఓర్పుతో విని బాధితులకు భరోసా కల్పించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు.“ప్రజల పక్కన -- ప్రతి సమస్యకు పరిష్కారం” అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# తమిళనాడులో బిగ్ ట్విస్ట్..
# రేపు విజయ్ ప్రమాణ స్వీకారంపై మళ్లీ సస్పెన్స్!

ప ఉదయం ప్రమాణ స్వీకారం చేయనున్నారని టీవీకే, వామపక్షాలు సంబరాలు చేసుకుంటున్నాయి. రేపు ఉదయం 11 గంటలకు విజయ్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని టీవీకే, వామపక్షాల నాయకులు ప్రకటన చేశారు. కానీ విజయ్‌ని రేపు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించలేదని లోక్ భవన్ వర్గాలు తెలిపాయి.టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు మద్దతు పలికాయి. రెండేసి స్థానాలు గెలుచుకున్న వీసీకే, ఐయూఎంఎల్ కూడా మద్దతు ఇస్తామని తెలిపాయి. కానీ గవర్నర్‌కు మద్దతు లేఖను ఈ పార్టీలు అందించలేదు. దీంతో ప్రమాణ స్వీకార అంశం మళ్లీ మొదటికి వచ్చి, సస్పెన్స్ కొనసాగుతోందివిజయ్ ఈరోజు సాయంత్రం మూడోసారి గవర్నర్‌ను కలిసి తనకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల జాబితాను అందజేశారు. విజయ్‌కు మద్దతిస్తున్నట్లు ఇప్పటికే కాంగ్రెస్ గవర్నర్‌కు లేఖను అందజేసింది. ఈరోజు వామపక్షాలు కూడా మద్దతు లేఖను అందించాయి. వీఎంసీ, ఐయూఎంఎల్ మద్దతు ప్రకటించాయి. కానీ గవర్నర్‌కు లేఖను అందజేయలేదు. లేఖ అందజేయడంపై రేపు నిర్ణయిస్తామని వీసీకే తెలిపింది. మరోవైపు, టీవీకే పార్టీకి మద్దతు ఇవ్వబోవడం లేదని తాజాగా ఐయూఎంఎల్ ప్రకటన విడుదల చేసింది.చివరి నిమిషంలో వీసీకే, ఐయూఎంఎల్ చేయివ్వడంతో, ఎమ్మెల్యేల బలం 116 వద్ద ఆగిపోయింది. టీవీకే 107, కాంగ్రెస్ 5, వామపక్షాలు 4 సీట్లు విజయ్‌కి పూర్తి మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, విజయ్‌ని రేపు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ఆహ్వానించలేదని లోక్ భవన్ వర్గాలు తెలిపాయి.

# ఉదయం 11 గంటలకు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం చేస్తారు: బాలకృష్ణన్

టీవీకే అధ్యక్షుడు విజయ్ రేపు ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని సీపీఐ(ఎం) నాయకుడు కే.బాలకృష్ణన్ తెలిపారు. ప్రమాణ స్వీకారం కోసం ఆహ్వానాలు పంపించడం జరుగుతుందని అన్నారు. టీవీకే అధినేత విజయ్‌కి మద్దతిస్తూ తాము గవర్నర్‌కు లేఖను అందజేశామని తెలిపారువిజయ్ గవర్నర్‌ను కలిశారని, తగినంత బలం ఉండటంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని గవర్నర్ సూచించినట్లు చెప్పారు. తాము ప్రభుత్వానికి మద్దతు పలికినందుకు గాను విజయ్ అక్కడి నుంచి నేరుగా తమ కార్యాలయానికి వచ్చి ధన్యవాదాలు తెలియజేశారని చెప్పారు.టీవీకే పార్టీకి మొదట ఐదుగురు సభ్యులు ఉన్న కాంగ్రెస్ మద్దతు పలికింది. ఈరోజు సీపీఐ, సీపీఎం, వీసీకే కూడా మద్దతు తెలపడంతో విజయ్ సారథ్యంలో ప్రభుత్వం కొలువుతీరేందుకు అంతా సిద్ధమైంది.టీవీకేకు తాము బయటి నుంచి మద్దతిస్తామని, ప్రభుత్వంలో చేరబోమని సీపీఎం నేత యు.వాసుకి తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ, సీపీఐ, సీపీఎం రాష్ట్ర కమిటీలు ఈరోజు సమావేశమయ్యాయని, టీవీకే ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతివ్వాలని నిర్ణయించుకున్నాయని తెలిపారు.

## పత్తికొండ అంగన్వాడీ కేంద్రాలలో

# అవకతవకలపై బీజేపీ ఆగ్రహం

**పత్తికొండ , మే 08 (స్ఫూర్తి పత్రిక):** జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు బీజేపీ వినతిపత్రం సమర్పణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పత్తికొండ మండలంలోని కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలు, నిర్లక్ష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్,(పిడి )విజయ గారికి శుక్రవారం వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పత్తికొండ బీజేపీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్తికొండ మండలంలోని కొన్ని అంగన్వాడీ కేంద్రాలు దాదాపు గత 5 నెలల నుంచి నిర్దిష్ట సమయాలకు తెరవడం లేదని, కేంద్రాల్లో టీచర్లు లేకుండా ఆయాలకే బాధ్యతలు అప్పగించి వెళ్లిపోతున్నారని ఆరోపించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న బాల సంజీవని కిట్టు, బాలామృతం, అన్ని రకాల పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ కావడం లేదని, రికార్డుల్లో కూడా తారుమారులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అలాగే కొంతమంది అంగన్వాడీ సిబ్బంది విధులను పక్కనపెట్టి, సెలవులు పెట్టకుండా రాజకీయ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని, సూపర్వైజర్లు మరియు సంబంధిత అధికారులు సరైన పర్యవేక్షణ చేయడం లేదని అందుకే కిందిస్థాయి సిబ్బంది నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే ఎమ్మార్వో గారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.అంగన్వాడీ కేంద్రాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. విధులకు హాజరుకాని సిబ్బంది, రాజకీయాల్లో పాల్గొంటున్న టీచర్లు మరియు ఆయాలపై విచారణ చేపట్టాలని, సిడిపిఓ ప్రతిరోజు ఆఫీసుకు మరియు సూపర్వైజర్ల బాధ్యతారాహిత్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సమయపాలన కచ్చితంగా అమలు చేసి, బాల సంజీవని కిట్టు,బాలామృతం, అన్ని రకాల పౌష్టికాహార పంపిణీ పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిలా ప్రధాన కార్యదర్శి గోదిపల్లి మలతి, తదితరులు పాల్గొన్నారు.



## శాంసంగ్ చరిత్రలో భారీ సమ్మె!!




శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం చరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య. వేతన పెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలం కావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్ కు సిద్ధమవుతోంది.శాంసంగ్ 55 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్క రోజు సమ్మె జరిగింది. తాజాగా జూలై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు.సియోల్ కు 38 కిలోమీటర్ల దూరంలోని హ్వాసియోంగ్ లోని శాంసంగ్ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీలకు 5,000 మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యాన్ కుక్ బ్లూమ్ బర్గ్ న్యూస్ కు తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కన పెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు.3% వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదట చెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28,000 మందికి పైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.సెమీకండక్టర్ సిబ్బందికి ప్రథమార్ధం పనితీరు సంబంధిత బోనస్ లను ప్రకటించడం ద్వారా కార్మికుల స?మ్మె ప్రయత్నాన్ని భగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కాని వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్టంగా 75% గతంలో సాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగా ఉంది.కొరియాలోని అనేక ప్రముఖ కంపెనీలను పీడిస్తున్న గ్రౌండ్ అప్ కల్లోలాన్ని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎప్పుడో నివారించింది. శాంసంగ్ దివంగత చైర్మన్, ప్రస్తుత అధినేత జే వై లీ తండ్రి లీ కున్ హీ యూనియన్లు ఏర్పడకుండా నిరోధించడానికి ఎంతగానో ప్రయత్నించారు. ఇప్పుడు నేషనల్ శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ అనేది సుమారు 28,000 మందికి పైగా కార్మికులతో కంపెనీ యూనియన్లలో కెల్లా అతి పెద్దది.

## దేశంలో విరివిగా పెరిగిన చేపల వినియోగం తాజా అధ్యయనంలో వెల్లడి



కాలం మారుతున్నా కొద్ది ప్రజల ఆహార, అభిరుచుల్లో కూడా మార్పులు వస్తున్నాయి. గత పదిహేనేళ్ల కాలంలో దేశంలో చేపల వినియోగం 81 శాతం పెరిగింది. 2005లో 4.9 కిలోలుగా ఉన్న వార్షిక తలసరి వినియోగం 2021 నాటికి 8.89 కిలోలకు పెరిగినట్లు తాజాగా జరిగిన అధ్యయనం వెల్లడించింది. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ లాంటి ప్రభుత్వ విభాగాలతో కలిసి వరల్డ్ ఫిష్, ది ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఈ అధ్యయనం చేసింది.2005-06 నుంచి 2020-21 నడుమ జరిగిన ఈ అధ్యయనంలో.. దేశంలో చేపల ఉత్పత్తి కూడా రెట్టింపై 14.164 మిలియన్ టన్నులకు చేరినట్లు తేలింది. దేశీయ వినియోగం 2005-2006లో 82.36 శాతం ఉండగా, 2019-2020 నాటికి 83.65 శాతానికి చేరింది. మిగతా మొత్తం ఆహారేతర అవసరాలకు, ఎగుమతులకు ఉపయోగించినట్లు వెల్లడైంది. ఇదిలావుంటే.. స్థానిక వినియోగానికి చేపలు, చేపల ఉత్పత్తుల దిగుమతి కూడా గణనీయంగా పెరిగినట్లు ఈ అధ్యయనం పేర్కొంది.స్థానికంగా లభించే, దిగుమతి చేసుకున్న చేపలను పరిగణనలోకి తీసుకుంటే.. దేశీయ మార్కెట్లో వినియోగించే చేపల మొత్తం పరిమాణం 120 శాతం పెరిగి 5.428 మిలియన్ టన్నుల నుంచి 11.924 మిలియన్ టన్నులకు పెరిగింది. తాజా అధ్యయనం ప్రకారం.. త్రిపురలో అత్యధికంగా చేపల వినియోగదారులు 99.35% ఉన్నారు. ఇక హర్యానాలో అత్యల్పంగా 20.55% మంది మాత్రమే చేపలను ఆహారంగా తీసుకుంటున్నారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, గోవాలలో చేపలు తినే జనాభా 90 శాతానికి పైగా ఉంది. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లలో ఈ గణాంకాలు 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.కేరళ (53.5%), గోవా (36.2%) రాష్ట్రాల్లో రోజూ చేపలే తినేవారు ఎక్కువగా ఉన్నారు. వారానికి ఒకరోజు చేపలు తినేవారు అస్సాం, త్రిపుర రాష్ట్రాల్లో అధికంగా 69 శాతం చొప్పున ఉన్నారు. దేశంలో వార్షిక తలసరి చేపల వినియోగం 2029 2030 నాటికి 19.8 కిలోలకు పెరుగుతుందని తాజా అధ్యయనం అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు కంటే చేపల వినియోగం వేగంగా పెరుగుతున్నట్లు పేర్కొంది. ప్రజల్లో ఆరోగ్యస్పృహ విస్తరించడం ఇందుకు కారణంగా పరిశోధకులు అంచనా వేశారు.భారత్‌లో చేపలకు పెరుగుతున్న డిమాండుతో ప్రపంచంలో చేపలను అత్యధికంగా వినియోగిస్తున్న మూడో దేశంగా ఉన్నదని, అయితే ప్రపంచవ్యాప్తంగా చేపల సగటు వినియోగంతో పోల్చితే మనమింకా వెనుకబడే ఉన్నామని %×జూా=% డైరెక్టర్ జనరల్ హిమాంశు పాఠక్ తెలిపారు.

## ఇక టాటాసన్స్ కంట్రోల్‌లోనే 'టాటా ప్లే'..!




టాటా సన్స్ అనుబంధ సంస్థ టాటా ప్లేలో తన వాటాను పెంచుకున్నది. మరోవైపు ఇందులో భాగస్వామ్య సంస్థగా ఉన్న మరో ఎంటర్ టైన్ మెంట్ సంస్థ డిస్నీ.. టాటా ప్లేలో పూర్తి వాటాలను టాటా సన్స్‌కు అప్పగించేందుకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు, అమెరికా కేంద్రంగా పని చేస్తున్న వాల్ట్ డిస్నీ.. భారత్‌లో తన కార్యకలాపాలను రిలయన్స్ ఇండస్ట్రీస్ సారథ్యంలోని జియోలో విలీనం చేస్తున్నది. ఆ వ్యాపారాలపై కేంద్రీకరించేందుకే టాటా ప్లేలోని తన పూర్తి వాటాలను డిస్నీ వదిలేసుకున్నది.టాటా ప్లేలో టాటా సన్స్ తన వాటాను గత నెలలో 70 శాతానికి పెంచేసుకున్నది. సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడుల సంస్థ టెమాసెక్ నుంచి 100 మిలియన్ డాలర్లకు 10 శాతం వాటా సొంతం చేసుకుంది. దీని తర్వాత టాటా ప్లే, టాటా గ్రూప్ మధ్య 70:30 జాయింట్ వెంచర్ గా మారిపోయింది. తాజాగా చేసుకున్న ఒప్పందం ప్రకారం టాటా ప్లేలోని మిగతా 30 శాతం వాటాలనూ టాటా సన్స్ కు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతో టాటా ప్లే పూర్తిగా టాటా సన్స్ అనుబంధ సంస్థగా మారిపోనున్నది.

# ఇండిగో లాభాలు రెట్టింపు




ఇండిగో కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం లో రూ.17,825.3 కోట్ల ఆదాయంపై రూ.1,894.8 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తేఇండిగో లాభాలు రెట్టింపున్యూఢిల్లీ: ఇండిగో కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్స రం నాలుగో త్రైమాసికం లో రూ.17,825.3 కోట్ల ఆదాయంపై రూ.1,894.8 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 26 శాతం మాత్రమే పెరిగినా, నికర లాభం మాత్రం మాత్రం రెండు రెట్లకుపైగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ రూ.71,200 కోట్ల ఆదాయంపై రూ.8,172.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం అన్ని త్రైమాసికాల్లోనూ లాభాలు నమోదు చేసినట్టు కంపెనీ సీఈఓ పీటర్ ఎల్బర్స్ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రద్దీగా ఉండే మార్గాల్లో బిజినెస్ క్లాస్ ప్రవేశపెట్టబోతున్నట్టు కంపెనీ తెలిపారు.

### మా కంపెనీకి జీతాలు పెరిగినయ్..'

## ఉద్యోగులకు ఎయిర్ ఇండియా

ఎయిర్ ఇండియా ఉద్యోగులకు ఆ కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా గురువారం తన ఉద్యోగులకు వార్షిక జీతాల పెంపును ప్రకటించింది.అలాగే పైలట్లకు వార్షిక పనితీరు బోనస్‌ను కూడా ప్రవేశపెట్టింది.వార్షిక జీతాల పెంపు ఏప్రిల్ 1,2024 నుంచి అమలు కానున్నట్లు ఎయిర్ ఇండియా సీహెచ్ఆర్ఓ రవీంద్ర కుమార్ జీపీ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ వ్యక్తిగత పనితీరు ఆధారంగా బోనస్ ప్రకటిసున్నట్లు ఆయన పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో, ఎయిర్‌లైన్ వృద్ధి, పరివర్తనకు బలమైన పునాదులు వేయడంలో కీలక మైలురాళ్లను సాధించిందని %జ఼=ా% రవీంద్ర కుమార్ తెలిపారు. ప్రయాణంలో భాగంగా, ఎయిర్ ఇండియా సమకాలీన వార్షిక పనితీరు అంచనా ప్రక్రియ రైజ్‌ను ప్రవేశపెట్టిందని.. ఉద్యోగుల కోసం సరళీకృత, మార్కెట్-పోటీ, ఉత్పాదకత-ఆధారిత పరిహార నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. కాగా 2023లో, వారసత్వ ఉద్యోగులకు పరిహారం, ఒప్పంద పునర్నిర్మాణం మాత్రమే జరిగింది.2022 చివరిలో ప్రకటించిన ఐదు సంవత్సరాల పరివర్తన ప్రణాళిక కింద ఎయిర్ ఇండియా ఎయిర్‌లైన్స్ తనను తాను పునరుద్ధరించుకునే ప్రక్రియలో ఉంది. రెండేళ్ల క్రితం నష్టాల్లో ఉన్న విమానయాన సంస్థను టాటా గ్రూప్ టేకోవర్ చేసినప్పటి నుంచి ఎయిర్ ఇండియా సిబ్బందికి ఇది తొలి మదింపు ప్రక్రియఉద్యోగులలో పనితీరు-ఆధారిత, ప్రతిభ ఆధారిత గుర్తింపు సంస్కృతిని పెంపొందించడానికి పెద్ద ప్రయత్నాలలో భాగంగా ప్రతిభను ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి ఎయిర్ ఇండియా వేతన పెంపులను అందజేస్తోందని ఒక నివేదిక పేర్కొంది.కొత్త పనితీరు నిర్వహణ వ్యవస్థ (%=అంవ఼ూ×%) ఆధారంగా వార్షిక అంచనాలు, గ్రౌండ్ స్టాఫ్, క్యాబిన్ సిబ్బంది, పైలట్‌లతో సహా డిసెంబర్ 31, 2023కి ముందు చేరిన ఉద్యోగులందరికీ అందించింది కంపెనీ. ప్రస్తుతం ఎయిర్ ఇండియాలో దాదాపు 18,000 మంది ఉద్యోగులు ఉన్నారు.ఎయిర్ ఇండియా ప్రయాణికులకు ఊరట..విధుల్లో చేరిన సిబ్బంది2023-24 ఆర్థిక సంవత్సరానికి ఫిక్స్‌డ్ పే పెరగడంతో పాటు, కంపెనీ, వ్యక్తిగత పనితీరు ఆధారంగా ఎయిర్‌లైన్ తన పైలట్‌లకు వార్షిక లక్ష్య పనితీరు బోనస్‌ను ప్రవేశపెట్టినట్లు నివేదిక పేర్కొంది.టాటా గ్రూప్‌లో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, కనెక్ట్ (గతంలో ఎయిర్ ఏషియా ఇండియా), విస్తారా అనే నాలుగు విమానయాన సంస్థలు ఉన్నాయి.

## ఐఆర్‌సిటిసి అందిస్తోన్న ఒడిశా టూర్ ప్యాకేజీ వివరాలివే..!

ఒడిశాలో ప్రసిద్ధిచెందిన ప్రదేశాలు చాలానే ఉన్నాయి. ఇక, ఇందులో పుణ్యక్షేత్రాలకు కొదవే లేదు. ఒడిశా రాష్ట్రంలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను చూడాలనుకునేవారికి ఐఆర్‌సిటిసి ఓ సరికొత్త టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ టూర్ ప్యాకేజీ మొత్తం మూడు రోజులు ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీ భువనేశ్వర్ నుంచి రోడ్డు మార్గంలో ఉంటుంది.ఈ ప్యాకేజీలో భాగంగా ఇందులో ప్రముఖ దేవాలయాలు కోణార్క్, పూరి సందర్శన, చిలికా లేక్, బీచ్‌లను సందర్శించేయొచ్చు. ఇక, ఈ ప్యాకేజీ ఎక్సోటిక్ ఒడిశా పేరిట ప్రారంభమైంది. 10760 రూపాయలతో ఈ టూర్ ప్యాకేజీ ప్రారంభమవుతుంది. ప్రతి రోజూ ఈ టూర్ పర్యాటకులకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్యాకేజీ వివరాలు తెలుసుకుందాం పదండి..టూర్ ప్యాకేజీ వివరాలు..ఒక్కో వ్యక్తి ధర (ఒకటి నుంచి ముగ్గురు వ్యక్తులు)సింగిల్ ఆక్యుపెన్సీ రూ.26870 చెల్లించాల్సి ఉంటుంది. డబుల్ ఆక్యుపెన్సీ అయితే రూ.14365 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ కీ రూ.10655 గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ.7005 చెల్లించాలి. చైల్డ్ వితవుట్ బెడ్(5-11) రూ.5630 చెల్లించాల్సి ఉంటుంది.ఒక్కో వ్యక్తి ధర (నలుగురు నుండి ఆరుగురు వ్యక్తులు)డబుల్ ఆక్యుపెన్సీ రూ.12200 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ రూ.10760గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ. 3645 చెల్లించాల్సి ఉంటుంది. చైల్డ్ వితవుట్ బెడ్(5-




11 ) రూ.3645 చెల్లించాలి.ఒక్కో వ్యక్తికి టిక్కెట్ వివరాలు... (07 నుండి పది మంది వ్యక్తులు)డబుల్ ఆక్యుపెన్సీ రూ.11450 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ అయితే రూ.10005 గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ.3460 చైల్డ్ వితవుట్ బెడ్(5-11) రూ.3460 చెల్లించాల్సి ఉంటుంది.మూడు రోజుల టూర్ షెడ్యూల్..ఈ టూర్‌లో భాగంగా మొదటి రోజు ఉదయం భువనేశ్వర్ విమానాశ్రయం/రైల్వే స్టేషన్ నుంచి పర్యాటకులను పికప్ చేసుకుని కోణార్క్ మీదుగా పూరికి బయలుదేరుతారు. అనంతరం అక్కడ కోణార్క్ సూర్య దేవాలయం, చంద్ర భాగ బీచ్ వంటి ప్రదేశాల సందర్శన ఉంటుంది. ప్రయాణికుల సొంత ఖర్చుతోనే మధ్యాహ్న భోజనం చేయాల్సి ఉంటుంది. అనంతరం పూరీకి వెళ్లి హోటల్‌లో డ్రాప్ చేయాల్సి ఉంటుంది. రాత్రి భోజనం, స్టేయింగ్ అక్కడే హోటల్‌లో ఉంటుంది. ఇక, రెండో రోజు పర్యటనలో భాగంగా ఉదయం అల్పాహారం ముగించుకుని పూరి జగన్నాథ ఆలయ దర్శనానికి బయలుదేరాల్సి ఉంటుంది. అనంతరం చిలికా సరస్సును సందర్శిస్తారు. సతపద వద్ద సీ మౌత్ వరకు బోట్ రైడ్ ఉంటుంది.ఈ బోటి రైడ్‌కయ్యే ఖర్చులు ప్రయాణికులే చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇక, అక్కడినుండి తిరుగు ప్రయాణంలో అలర్నాథ్ ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం పూరీకి తిరిగి వెళ్లి హోటల్ కు చేరుకుంటారు. ఆ మరుసటి రోజు (మూడోరోజు) ఉదయం టిఫిన్ చేసి హోటల్‌లో చెక్ అవుట్ చేస్తారు. బ్రేక్ ఫాస్ట్ తర్వాత హోటల్ నుంచి చెక్-అవుట్ చేస్తారు. భువనేశ్వర్ పట్టణ టూర్ ఉంటుంది.ధౌలి స్థూపం, లింగరాజ్ ఆలయం, ఉదయగిరి, ఖండగిరి గుహలు, ముక్తేశ్వరాలయ సందర్శన ఉంటుంది. ఆ తర్వాత భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్ లేదా రైల్వే స్టేషన్‌లో పర్యాటకులను డ్రాప్ చేస్తారు. దీంతో ఈ టూర్ ప్యాకేజీ ముగుస్తుంది. ప్రయాణికులు ఇతర పూర్తి సమాచారం కోసంఒడిశా టూర్ ప్యాకేజీ బుక్కింగ్ అధికారికి వెబ్‌సైట్‌ను

### ఈ పత్రాన్ని కలిగి ఉంటే మీరు "ఆయుష్మాన్ కార్డ్" పొందుతారు: రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్స!




దల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాల కింద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నాయి.నిరుపేదలకు ఈ పథకాలు అందజేయాలనేది ప్రభుత్వ సంకల్పం.ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన-ముఖ్యమంత్రి యోజన ఈ పథకాలలో ఒకటి. దీని కింద ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తారు. ఈ ప్రయోజనాన్ని పొందేందుకు, ప్రజలు ఆయుష్మాన్ కార్డును పొందాలి, దీనికి అర్హత అవసరం. ఆయుష్మాన్ కార్డ్‌కు ఎవరు అర్హులు అనే సమాచారం ఇక్కడ ఉంది.ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ముఖ్యమంత్రి యోజన వంటి వాటిని తీసుకోండి. మీరు ఈ హెల్త్ ప్లాన్‌లో చేరడం ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్సను సద్వినియోగం చేసుకోవాలంటే, ముందుగా మీరు దీనికి అర్హులా కాదా అనేది తెలుసుకోవాలి. కాబట్టి ఈ పథకం యొక్క అర్హత జాబితా గురించి తెలుసుకుందాం.మీ వద్ద ఈ పత్రాలు ఉంటే ఈరోజే ఆయుష్మాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోండికార్డ్ హోల్డర్లుఅసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారుదినసరి కూలీగా పనిచేస్తున్న ప్రజలుగ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలునిరాశ్రయులైన లేదా గిరిజన ప్రజలుషెడ్యూల్డ్ కులాలు లేదా తెగలకు చెందిన వ్యక్తులుకుటుంబంలో వికలాంగులు ఉన్నవారు అర్హులు.ఎలా దరఖాస్తు చేయాలి?అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి సమీపంలోని పబ్లిక్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించవచ్చుఇక్కడకు వెళ్లడం ద్వారా, మీ అర్హత తనిఖీ చేయబడుతుంది మరియు మీకు సంబంధించిన పత్రాలు ధృవీకరించబడతాయిఅప్పుడు పరీక్ష సరైనదని తేలినప్పుడు, దరఖాస్తు చేయబడుతుంది.ఆయుష్మాన్ భారత్ యోజన కింద లభించే ప్రయోజనాలు, అర్హులైన మరియు ఆయుష్మాన్ కార్డు హోల్డర్ల గురించి ఆయన మాట్లాడారు. ఈ కార్డు ద్వారా మీరు ఆయుష్మాన్ యోజన కింద నమోదిత ఆసుపత్రిలో ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స పొందవచ్చు.

## తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు రోజులు వర్షాలే- భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు



తెలుగురాష్ట్రాల్లో రాజకీయ వేడితోపాటు సూర్యుడి వేడి కూడా తగ్గింది. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది.మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది.ఆంధ్రప్రదేశ్లో వాతావరణం ఎలా ఉంటుంది?రాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి.గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది.తిరుమలలో కుండపోత...తిరుమలలో కుండపోత వాన వెంకటేశ్వర స్వామి భక్తులను ఇబ్బంది పెట్టింది. లోతట్టు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. అప్పటి వరకు ఉక్కపోతతో అల్లాడిపోయిన భక్తులు ఒక్కసారిగా చల్లటి వాతావరణం ఆవరించడంతో ఉపశమనం పొందారు.తెలంగాణలో వెదర్ చూస్తే...మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, ఛత్తీస్గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com